వాయిస్ ఆఫ్ ప్రజలు
వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, మార్చి 27, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇరాన్ పై అమెరికా చర్యలకు నాటో మద్దతు

అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై సైనిక దాడులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని నాటో (నాటో) సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే ప్రకటించారు. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న చర్యలను ఆయన బహిరంగంగా సమర్థించారు. ఇరాన్ చేపడుతున్న అణు, క్షిపణి కార్యక్రమాల వల్ల ఐరోపా భద్రతకు తీవ్ర ముప్పు పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్‌తో ఉద్రిక్తతల విషయంలో నాటో తమకు మద్దతు ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ విషయాన్ని అమెరికా ఎప్పటికీ మర్చిపోదని తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే మార్క్ రుట్టే స్పందించారు. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభంలో నాటో కూటమి పాత్రను రుట్టే సమర్థించారు. గతంలో యుద్ధ సమయంలో టర్కీ వైపు దూసుకొచ్చిన మూడు బాలిస్టిక్ క్షిపణులను నాటో విజయవంతంగా అడ్డుకుందని ఆయన గుర్తుచేశారు.



## బఫర్ జోన్ పేరుతో భారీ భూసేకరణ: కేటీఆర్

**డీపీఆర్‌ను సభ ముందు ఉంచాలని డిమాండ్**

**సీఎంమంత్రుల మధ్య వ్యత్యాసాలపై సందేహాలు**

**పేదల ఇళ్ల కూల్చివేతపై తీవ్ర విమర్శలు**

**ఆరోపణలను ఖండించిన మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, మార్చి 27: మూసీ అభివృద్ధి ప్రాజెక్టు మరోసారి రాజకీయ వాదోపవాదాలకు కేంద్రంగా మారింది. కేటీఆర్ శాసనసభలో ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తూ ప్రాజెక్టు డీపీఆర్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ఖర్చు, భూసేకరణ విధానం, బఫర్ జోన్ పరిమితులపై అనేక సందేహాలను లేవనెత్తారు. బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రాజెక్టు వ్యయం రూ.1.5 లక్షల కోట్లు ఉంటుందని ప్రకటించారని గుర్తు చేశారు. అయితే మంత్రి శ్రీధర్ బాబు తొలి విడత ఖర్చు రూ.67 వేల కోట్లు మాత్రమేనని చెప్పడంపై సందేహం వ్యక్తం చేశారు. డీపీఆర్ అసలు విలువ రూ.50 వేల కోట్లకు చేరుకునే

(మిగతా 2వ పేజీలో)

# విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యం.. నిధులు పుష్కలం: సీఎం రేవంత్

**ఆరోగ్యశ్రీపై తప్పుడు ప్రచారాన్ని ఖండించిన ముఖ్యమంత్రి**

**నెలకు సగటున రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి**

**బకాయిలు చెల్లిస్తూ పథకం పరిధిని రూ.10 లక్షలకు పెంపు**

**బోధనాసుపత్రులకు ఆరోగ్యశ్రీ రోగులను మళ్లించే యోచన**

**సీఎంఆర్‌ఎఫ్, ఆరోగ్యశ్రీ కింద వేల కోట్ల వ్యయం**

**వైద్య సేవల విస్తరణకు కొత్త ప్రణాళికలు సిద్ధం**



హైదరాబాద్, మార్చి 27: విద్య, వైద్యం రంగాలు ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైనవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు కీలక రంగాలకు అవసరమైనన్ని నిధులు కేటాయిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిధుల కోత విధించబోమని తెలిపారు. లక్ష్యాల సాధన కోసం అవసరమైతే అదనపు నిధులను కూడా విడుదల చేస్తామని పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ సీఎం ఆరోగ్యశ్రీ పథకం అమలు విధానాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెల సగటున రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. అయితే బకాయిల కారణంగా ప్రైవేటు ఆస్పత్రులు మూతపడుతున్నాయనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఖండించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు.

2023 డిసెంబర్ 7 నాటికి ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.627 కోట్లుగా ఉన్నాయని, ఆ బకాయిలను చెల్లిస్తూనే పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని వివరించారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద మొత్తం రూ.2,408.51 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927.99 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480.52 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం రూ.727.75 కోట్ల బకాయిలు ఉండగా, వారసత్వంగా వచ్చిన మరో రూ.100 కోట్ల బకాయిలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెల్లింపులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఇప్పటివరకు ఈ నిధి కింద రూ.2,046 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. మొత్తం ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ కింద దాదాపు రూ.4,500 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

రాష్ట్రంలోని వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 35 మెడికల్ కాలేజీలు ఉన్నప్పటికీ బోధనాసుపత్రుల్లో రోగుల రద్దీ తక్కువగా ఉందని

(మిగతా 2వ పేజీలో)



## 'అనర్హత' వివాదం మళ్లీ హైకోర్టులోకి

**కడియం శ్రీహరి, సంజయ్‌కుమార్‌లకు నోటీసులు జారీ**

**స్పీకర్ తీర్పును సవాల్ చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు**

**ఫిరాయింపులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు ఆదేశం**

**వ్యక్తిగతంగా నోటీసులు అందించేందుకు పిటిషనర్లకు అనుమతి**

**తదుపరి విచారణ ఏప్రిల్16కు వాయిదా**

హైదరాబాద్, మార్చి 27: ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం మరోసారి న్యాయస్థానంలో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ హైకోర్టు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్లకు నోటీసులు జారీ చేసింది. వారి అనర్హతపై దాఖలైన పిటిషన్లలో స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ

(మిగతా 2వ పేజీలో)

# విరమణకు షరతులు

**ఇరాన్‌కు అమెరికా 15 ప్రతిపాదనలు**

**అంగీకరిస్తే నెలరోజుల కాల్పుల విరమణ ఆఫర్**

**ప్రతిపాదనలు తిరస్కరించిన టెహ్రాన్**

**అమెరికాకు 8 కఠిన షరతులు విధించిన ఇరాన్**

**కొనసాగుతున్న ఇజ్రాయెల్-ఇరాన్ దాడులు**



దుబాయ్ : పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో కాల్పుల విరమణకు అమెరికా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ ముందు 15 ప్రతిపాదనలు ఉంచగా, వాటిని అంగీకరిస్తే నెలరోజుల పాటు కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. అయితే ఆ ప్రతిపాదనలను ఇరాన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ముఖ్యంగా అణు, క్షిపణి కార్యక్రమాలను నిలిపివేయడం, హార్మూజ్ జలసంధిపై నియంత్రణ వదులుకోవడం, హెజ్బొల్లా వంటి

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ హయాంలో ఆస్పత్రుల బకాయిల పెరుగుదల: హరీశ్

**సభలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన**

**ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలు తిరస్కరణ**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఆరోగ్యశ్రీ పథకం అమలుపై రాజకీయ వాగ్వాదం మరింత వేడెక్కుతోంది. బీఆర్‌ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, ఈ పథకంలో కొత్తగా ఎలాంటి మార్పులు తీసుకురాలేదని ఆరోపించారు. శాసనసభ లాబీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన, ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొన్నారు. 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీపై నెలకు రూ.32 కోట్లు ఖర్చు అవుతుండగా, 2023 నాటికి అది రూ.68 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం చెబుతున్న రూ.89 కోట్ల నెలవారీ ఖర్చు కూడా సహజ పెరుగుదల మాత్రమేనని, ఇందులో ప్రత్యేకతేమీ లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రులకు బకాయిలు పెరిగాయని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరోగ్యశ్రీ అమలులో లోపాలు ఉన్నాయని,

(మిగతా 2వ పేజీలో)

### మార్కాపురంలో ఘోర బస్సు ప్రమాదం

# 14మంది సజీవ దహనం

**స్టీరింగ్ లోపం, ఢీకొట్టిన టిప్పర్,, క్షణాల్లో అగ్నికీలలు**

**చిన్నారులు, మహిళలు సహా పలువురి దుర్మరణం**

**28 మంది గాయాలతో బయటపడినా మిగిలింది విషాదమే**

**స్పందనలో ఆలస్యం, భద్రతా లోపాలపై తీవ్ర ప్రశ్నలు**

**ప్రధాని సంతాపం, సహాయం ప్రకటనలు**



మార్కాపురం : ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తెల్లవారిన బతుకులను క్షణాల్లో చీకటిలో ముంచేసింది. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణ ఘటనలో 14 మంది సజీవ దహనం కావడం రాష్ట్రాన్ని కలిచివేసింది. నిద్రలో ఉన్న ప్రయాణికులు ఏం జరుగుతుందో గ్రహించేలోపే మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకంగా మారింది. తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరి వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యర్రగొండపాలెం దాటిన తర్వాతే ప్రమాద సంకేతాలు కనిపించాయి. స్టీరింగ్‌లో సమస్య తలెత్తడంతో డ్రైవర్ తాత్కాలికంగా

(మిగతా 2వ పేజీలో)

## పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. పార్కులు, రోడ్లకు విముక్తి





## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో వెలుగులోకి కొత్త వ్యక్తులు.. 15కి చేరిన నిందితులు

## మానవ అక్రమ రవాణా కేసు.. జగ్గారెడ్డిని నిర్దోషిగా ప్రకటించిన కోర్టు



వాయిస్ టుడే
జనగాత్రం - మనచేతం
గురువారం, మార్చి 27, 2026

# విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యం.. నిధులు పుష్కలం: సీఎం రేవంత్



చెప్పారు. అందువల్ల ఆరోగ్యశ్రీ లబ్ధిదారులను ఈ బోధనాసుపత్రులకు మళ్లించే చర్యలు చేపడుతున్నామని వివరించారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యం పెరిగి, సేవలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆస్పత్రుల నిర్వహణను పర్యవేక్షించేందుకు గ్రూప్1 లేదా గ్రూప్2 అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవన భీమా' అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. విదేశాల్లో ఉన్న తెలుగు వైద్యుల సేవలను వినియోగించుకునేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇదే సందర్భంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంపై ప్రైవేటు ఆస్పత్రులు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కొత్తగా 330 కార్పొరేట్ ఆస్పత్రులు ఈ పథకంలో చేరాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు చెల్లింపులు క్రమం తప్పకుండా జరుగుతున్నాయని చెప్పారు. అలాగే ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. దావోస్ సమావేశాల ద్వారా 44 ఎంవోయూలు కుదుర్చుకొని రూ.2,19,182 కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని వెల్లడించారు. పెట్టుబడులపై ప్రతిపక్ష విమర్శలు అనవసరమని వ్యాఖ్యానించారు. మొత్తంగా, ఆరోగ్యశ్రీ అమలు, వైద్య రంగ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించడంతో పాటు తప్పుడు ప్రచారాలను ఖండించారు.

## విరమణకు షరతులు



మిలిటెంట్ గ్రూపులకు మద్దతు నిలిపివేయడం వంటి షరతులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా అమెరికాకు ఎనిమిది షరతులు విధించింది. తమపై ఉన్న అన్ని ఆంక్షలను ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి అమెరికా సైన్యాన్ని పూర్తిగా వెనక్కి తీసుకోవాలని, భవిష్యత్తులో దాడులు జరగబోవని హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. అలాగే హోర్ముజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని స్పష్టం చేసింది. ఇక మరోవైపు ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పరస్పర దాడులు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయి. గల్ఫ్ దేశాలపై కూడా ఇరాన్ డ్రోన్ దాడులు జరుపుతోంది. అమెరికా అదనంగా సైనిక బలగాలను ప్రాంతానికి తరలిస్తోంది. పరిస్థితి నియంత్రణలోకి రావడానికి పలు దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. పాకిస్తాన్ ఈ చర్చలకు వేదికగా నిలవడానికి ముందుకు వచ్చినప్పటికీ, ఇరాన్ ప్రత్యక్ష చర్చలు జరగడం లేదని స్పష్టం చేసింది. యుద్ధం ఎప్పుడు ముగియాలో నిర్ణయించేది తమేనని టెహ్రాన్ పేర్కొంది. ఇదిలా ఉండగా, ఇరాన్ అమెరికా యుద్ధ నౌక 'అబ్రహం లింకన్'పై దాడి చేసినట్టు ప్రకటించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. కువైట్ విమానాశ్రయంపై డ్రోన్ దాడితో భారీ మంటలు చెలరేగాయి. అంతేకాకుండా బాబ్ ఎల్ మండెబ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడం ప్రపంచ వాణిజ్య రవాణాపై ఆందోళనలను రేకెత్తిస్తోంది. ఈ పరిణామాల మధ్య పశ్చిమాసియాలో శాంతి సాధన మరింత క్లిష్టంగా మారింది.

## మార్కాపురంలో ఘోర బస్సు ప్రమాదం .. 14మంది సజీవ దహనం

మరమ్మతులు చేసి ప్రయాణాన్ని కొనసాగించాడు. అయితే కొండ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కంకర లోడుతో కూడిన టిప్పర్‌ను తప్పించేందుకు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ఇప్పటికే లోపం ఉన్న స్టీరింగ్ పూర్తిగా జామ్ అయింది. అదుపు తప్పిన బస్సు టిప్పర్‌ను ఢీకొనడంతో ఆయిల్ ట్యాంక్ నుంచి మంటలు చెలరేగి క్షణాల్లో బస్సంతా అగ్నికీలల్లో చిక్కుకుంది. బస్సులో ఉన్న బ్యాటరీ పేలడం, డీజిల్ వ్యాపించడం వల్ల మంటలు మరింత విస్తరించాయి. పొగ, మంటల మధ్య ఉక్కిరిబిక్కిరైన ప్రయాణికులు బయటపడేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కొందరు డోర్లు, కిటికీ అద్దాలు పగులగొట్టి దూకి ప్రాణాలు నిలబెట్టుకోగా, 13 మంది అక్కడికక్కడే కాలిపోగా మరో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మొత్తం 28 మంది గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదు నెలల చిన్నారి, ఆరేళ్ల బాలిక సహా పలువురు మహిళలు ప్రాణాలు కోల్పోవడం మరింత విషాదాన్ని మిగిల్చింది. కుటుంబ సభ్యుల కళ్లముందే వారి బంధువులు మంటల్లో కాలి బూడిద కావడం అక్కడి వాతావరణాన్ని హృదయ విదారకంగా మార్చింది. మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉండటం మరింత కలచివేసింది. ప్రమాదానికి ముందే బస్సు పరిస్థితిపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. స్టీరింగ్ సమస్యపై డ్రైవర్‌తో వాగ్వాదం జరిగినప్పటికీ, ప్రయాణం కొనసాగించడం ఈ విషాదానికి కారణమైందని తెలుస్తోంది. ఇది రవాణా భద్రతా ప్రమాణాలపై తీవ్ర సందేహాలను లేవనెత్తుతోంది. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సేవలు స్పందించకపోవడం మరో ఆందోళనకర అంశంగా మారింది. పలుమార్లు కాల్ చేసినప్పటికీ డయల్ 100, 108 సేవలు ఆలస్యంగా స్పందించాయని బాధితులు ఆరోపించారు. అత్యవసర సమయాల్లో స్పందనలో లోపం ఎంత ప్రాణాంతకమో ఈ ఘటన మళ్లీ గుర్తుచేసింది. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు



రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. వైఎస్సార్‌సీపీ తరఫున ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ ఘటన కేవలం ఒక ప్రమాదం మాత్రమే కాదుడ నిర్లక్ష్యం, భద్రతా లోపాలు, సమయానుకూల స్పందన లేకపోవడం కలిపి ఎంతటి విషాదానికి దారి తీస్తాయో చెప్పే గాఢమైన గుర్తు. తెల్లారిన బతుకులు అగ్నికీలల్లో ఆవిరైపోయిన ఈ ఘటన మరలా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

## మానవ అక్రమ రవాణా కేసు.. జగ్గారెడ్డిని నిర్దోషిగా ప్రకటించిన కోర్టు



దశాబ్ద కాలానికి పైగా సంచలనం సృష్టించిన మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కేసులో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి (జయప్రకాష్ రెడ్డి), ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ కుమార్‌కు భారీ ఊరట లభించింది. ఈ కేసులో వీరిద్దరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ హైదరాబాద్‌లోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు గురువారం తీర్పు వెల్లడించింది. ఈ కేసు మూలాలు 2004 నాటివి. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి, తన అధికారిక లెటర్ హెడ్‌ను ఉపయోగించి ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారికి లేఖ రాశారని.. తన భార్య, కుమార్తె, కుమారుడి పేర్లతో నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ముగ్గురు వ్యక్తులను అమెరికాకు తరలించారని ఆరోపణలు వచ్చాయి. నకిలీ డాక్యుమెంట్లతో పాస్‌పోర్టులు పొంది, వారిని అమెరికా తీసుకెళ్లడం ద్వారా డబ్బు సంపాదించారనేది ప్రధాన ఆరోపణ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2018లో ఈ కేసు నమోదైంది. ఆ సమయంలో పోలీసులు జగ్గారెడ్డిని అరెస్టు చేయగా, ఆయన సుమారు మూడు నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. ఈ కేసులో జగ్గారెడ్డిని A1గా, కుసుమ కుమార్‌ను A3గా చేర్చారు. జగ్గారెడ్డి 2018-23 వరకు సంగారెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగడంతో, ఈ కేసు విచారణను ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు చేపట్టింది. సుదీర్ఘ విచారణ అనంతరం, జగ్గారెడ్డి, కుసుమ కుమార్ నేరానికి పాల్పడినట్లు సరైన ఆధారాలు లేవని కోర్టు అభిప్రాయపడింది. నేరాలు రుజువు కాకపోవడంతో వారిపై ఉన్న కేసును కొట్టివేస్తూ, ఇద్దరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితుల తరఫున న్యాయవాది జి.సంతోష్ రెడ్డి వాదనలు వినిపించారు.

## పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. పార్కులు, రోడ్లకు విముక్తి

హైదరాబాద్ : హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని పాత లే ఔట్లలో కబ్జాలకు గురైన ప్రజా ప్రయోజన స్థలాలపై హైడ్రా దృష్టి సారించింది. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. తాజాగా సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం పాటిఘనాపూర్‌లో భారీ ఆపరేషన్ నిర్వహించి, సుమారు 47,840 గజాల పార్కులు, రహదారుల స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. 1980లో పాటిఘనాపూర్‌లో 92 ఎకరాల్లో 1109 ప్లాట్లతో ఆనంద నగర్ కాలనీ లే ఔట్ వేశారు. అయితే, కబ్జాదారులు ఈ లే ఔట్‌ను వ్యవసాయ భూమిగా చిత్రీకరించి, నకిలీ పాస్‌బుక్‌లతో ఇతరులకు అమ్మకాలు జరుపుతున్నారని సోమవారం ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు అందింది. దీనిపై వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, బుధవారం క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. లే ఔట్‌లోని పార్కులు, రహదారుల స్థలాలు ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించుకుని, గురువారం ఉదయం భారీ ఆపరేషన్ చేపట్టారు. ఆక్రమణదారులు నిర్మించిన ప్రహరీలు, షెడ్లను తొలగించి, పార్కు స్థలాల్లో హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు. రోడ్లకు హద్దులు నిర్ణయించి, పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేశారు. పాటిఘనాపూర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోని పలు లే ఔట్లను కూడా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. గండిపేట మండలం వట్టినాగులపల్లిలోని శంకర హిల్స్ లే ఔట్, అమీన్‌పూర్ మండలం బీరంగూడలోని ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ లే ఔట్‌లలోని సమస్యలను పరిశీలించారు. శంకర హిల్స్ లే ఔట్‌లో యాజమాన్య హక్కులపై వివాదాలున్నట్లు, బీరంగూడ లే ఔట్‌లో కబ్జాదారులు అక్రమంగా 100 గజాల ప్లాట్లు అమ్ముతున్నట్లు బాధితులు కమిషనర్‌కు వివరించారు. అందరి వాదనలు విన్న ఆయన, సంబంధిత పత్రాలతో పూర్తి నివేదిక సమర్పించాలని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లే ఔట్లలో పార్కులు, రోడ్లు, ప్రజావసరాల స్థలాలను కచ్చితంగా పరిరక్షిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఇళ్లు కొనుగోలు చేసిన లేదా నిర్మించుకున్న అసలైన యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. బీరంగూడలోని శంభునికుంట వరద కాలువను పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిన సంస్థపై కేసులు నమోదు చేసి, కాలువను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలోని ప్రభుత్వ భూముల కబ్జాపై వచ్చిన ఫిర్యాదులపైనా విచారణ జరిపి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## 'అనర్హత' వివాదం మళ్లీ హైకోర్టులోకి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం స్పీకర్ కమ్ ట్రిబ్యునల్‌తో పాటు సంబంధిత ఎమ్మెల్యేలు పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అలాగే పిటిషనర్లు స్పీడ్ పోస్టు ద్వారా వ్యక్తిగతంగా నోటీసులు అందజేయవచ్చని అనుమతిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించాలని స్పష్టం చేసింది. ఇదే అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పిటిషన్లకు తాజా పిటిషన్లను జత చేయాలని రిజిస్ట్రీకి సూచించిన ధర్మాసనం, తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. వివరాల ప్రకారం, బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యాదులు సమర్పించారు. అయితే సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు విచారణ చేపట్టిన స్పీకర్ (ట్రిబ్యునల్ చైర్మన్‌గా) వారు పార్టీ మారలేదని పేర్కొంటూ తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ బీఆర్ఎస్‌కు చెందిన జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడం చట్టవిరుద్ధమని వాదించారు. స్పీకర్ తీర్పు అధికారిక కాపీ ఇంకా అందుబాటులోలేదని, దాన్ని సమర్పించేందుకు గడువు ఇవ్వాలని కోరగా కోర్టు అంగీకరించింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులైన స్పీకర్ కమ్ ట్రిబ్యునల్, సంబంధిత ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది. మొత్తంగా, ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశం రాజకీయంగా మాత్రమే కాకుండా న్యాయపరంగానూ కీలక మలుపు తిరిగింది. ఈ కేసు తుది తీర్పు రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశముంది.

## బఫర్ జోన్ పేరుతో భారీ భూసేకరణ: కేటీఆర్

అవకాశం ఉందని ఆరోపించారు. బఫర్ జోన్ కేవలం 50 మీటర్లు అని చెప్పినా, 5 కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ నోటీసులు ఎందుకు ఇస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. చట్టం పేదలపై కఠినంగా అమలవుతుండగా, పెద్దలపై మాత్రం సడలింపులు ఇస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా బఫర్ జోన్‌లో ఉన్న మంత్రుల ఇళ్లను వదిలేసి పేదల ఇళ్లను కూల్చడం అన్యాయమని ఆరోపించారు. అదేవిధంగా శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో ప్రాజెక్టు రద్దు, ఒత్తిడి, మేడిగడ్డ బరాజ్‌పై కక్ష వంటి అంశాలను కూడా ప్రస్తావించారు. భూముల కేటాయింపుల వెనుక పెద్దల ప్రయోజనాలు ఉన్నాయంటూ విమర్శించారు. ఇదిలా ఉంటే, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుకు సంబంధించి అదనంగా అవసరమయ్యే భూములపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఫార్మా సిటీ కోసం ఇప్పటికే 14 వేల ఎకరాలు సేకరించిన నేపథ్యంలో, 30 వేల ఎకరాల ప్రాజెక్టు కోసం మిగిలిన భూమి ఎక్కడి నుంచి వస్తుందో వివరించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను మంత్రి శ్రీధర్‌బాబు ఖండించారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ సిద్ధంగా ఉందని, దాన్ని ాంఖుఅ ఇవజవశ్రీశీజూఎవత్ ధ్ఖీఅని పరిశీలనకు పంపించామని తెలిపారు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత దాన్ని ఆన్‌లైన్‌లో బహిరంగ పరుస్తామని చెప్పారు. మొత్తంగా, మూసీ ప్రాజెక్టు పారదర్శకత, వ్యయం, భూసేకరణ అంశాలపై స్పష్టత లేకపోవడం వల్ల రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది.

## కాంగ్రెస్ హయాంలో ఆస్పత్రుల బకాయిల పెరుగుదల: హరీశ్

ఈ విషయాలను సభలో వివరించేందుకు తమకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక శాసనసభలో ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలపై కూడా వివాదం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పలు అంశాలపై ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను తిరస్కరించారు. బీసీల సంక్షేమ నిధుల వినియోగం, రాష్ట్రంలో డ్రగ్స్ సమస్య, జర్నలిస్టుల సంక్షేమం వంటి అంశాలపై చర్చించాలని కోరినా అనుమతి లభించలేదు. ఈ పరిణామాలతో ఆరోగ్యశ్రీ పథకం మాత్రమే కాకుండా, శాసనసభలో ప్రతిపక్షాలకు లభిస్తున్న అవకాశాలపైనా చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది.



## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో వెలుగులోకి కొత్త వ్యక్తులు.. 15కి చేరిన నిందితులు

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ కాల్పులు, డ్రగ్స్ కేసు విచారణ ముందుకు సాగేకొద్దీ కొత్త కోణాలు, కీలక వ్యక్తుల పాత్రలు బయటపడుతున్నాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణలో భాగంగా ఈ కేసులో ఓ పెద్ద డ్రగ్స్ రాకెట్ నడుస్తున్నట్లు గుర్తించారు. నిందితులు వారాంతాల్లో ప్రముఖుల కోసం ప్రత్యేకంగా డ్రగ్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు తేలడంతో ఈ కేసులో నిందితుల సంఖ్య 15కి చేరింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రోహిత్ రెడ్డితో పాటు, ఇటీవల అరెస్ట్ అయిన ప్రముఖ వైద్యుడు బాలాజీ, బాబీలోన్ పబ్ నిర్వాహకుడు అర్జున్‌రెడ్డి, ప్రియాంకరెడ్డి కలిసి ఈ వీకెండ్ పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు సిట్ విచారణలో వెల్లడైంది. రోహిత్ రెడ్డికి గత నాలుగేళ్లుగా డ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని, అప్పటి నుంచే ఈ పార్టీలు జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు జూబ్లీహిల్స్‌లో కూడా ఈ పార్టీలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. అంతేకాకుండా, డాక్టర్ బాలాజీకి గోవాలోని డ్రగ్స్ మాఫియాతో సంబంధాలున్నాయని తేలడం కేసులో మరో కీలక పరిణామం. కొన్నిసార్లు రోహిత్ రెడ్డి డ్రైవర్ శరత్ కూడా ఈ పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది. మరోవైపు, ఈ కేసులో ప్రధాన నిందితులైన రోహిత్ రెడ్డి, నమిత్ శర్మ, రితీశ్ రెడ్డిల మూడు రోజుల పోలీస్ కస్టడీ గురువారంతో ముగిసింది. వారిని రాజేంద్రనగర్‌లోని 12వ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరుపరిచిన సిట్ అధికారులు, విచారణలో మరిన్ని అంశాలు రాబట్టాల్సి ఉందని, మరో ఐదు రోజులు కస్టడీ పొడిగించాలని పిటిషన్ దాఖలు చేశారు. అయితే, కస్టడీ పొడిగింపునకు న్యాయమూర్తి నిరాకరించారు. నిందితులకు ఏప్రిల్ 8 వరకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో వారిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే డ్రగ్స్ సరఫరాదారులు అభిషేక్ సింగ్, రాకేష్ వర్మతో పాటు మరికొందరి పేర్లు బయటకు వచ్చాయి. సిట్ దర్యాప్తులో మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా వెలుగులోకి వస్తున్నాయని, త్వరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్ (వాయిస్ టుడే) : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భక్తకోటికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి వారు జన్మించిన ఈ పవిత్ర దినం, సీతాదేవితో కళ్యాణం జరిగిన రోజు కావడంతో భక్తులకు శుభప్రదమైనదని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. సద్గుణాల సారం శ్రీరామనామమని, ధర్మపాలనకు ఆదర్శంగా నిలిచిన శ్రీరాముడు సకల జగతికి ఆనందదాయకుడని అన్నారు. శ్రీసీతారాముల వారి దివ్య కళ్యాణం ప్రతి భక్తుని జీవితంలో శుభసూచకమని ఆయన పేర్కొన్నారు. జగదాభిరాముడు, జానకీరాముడు, దశరథరాముడు, కౌసల్యరాముడిగా భక్తుల హృదయాల్లో స్థానం సంపాదించిన శ్రీరాముడు, సీతమ్మతో కళ్యాణం జరిగిన తరువాత పట్టాభిరాముడిగా అవతరించిన మహోన్నతుడని వివరించారు. లోకకళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీ రవిచంద్ర అన్నారు. శ్రీరామచంద్రుడి జీవితం మన జీవనగమనానికి తారకమంత్రం అని వ్యాఖ్యానించారు. శ్రీసీతారాముల వారి కరుణాకటాక్షాలతో ఈ ఏడాది వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 డేస్ స్పెషల్ డ్రైవ్‌లో భారీ శుభ్రత చర్యలు



కూకట్‌పల్లి; మార్చి 28(వాయిస్ టుడే): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో 10 ఏళ్ల చెత్తకు పూర్తిస్థాయి పరిష్కారం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న "99 డేస్ స్పెషల్ డ్రైవ్" కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ని భరత్ నగర్ కాలనీలో భారీ శుభ్రత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించడం ఈ కార్యక్రమంలో ప్రధాన విశేషంగా నిలిచింది. ఈ శుభ్రత కార్యక్రమంలో సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేసి కాలనీని పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న జోనల్ కమిషనర్ కు, డిప్యూటీ కమిషనర్ కు మరియు శానిటేషన్ సిబ్బందికి స్థానికులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డితో పాటు కమిటీ సభ్యులు నాగేశ్వర్ రావు, బాబు, నరేష్ కుమార్, మధుకర్, బిక్షపతి గౌడ్, శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీలో ఎన్నో ఏళ్లుగా ఉన్న చెత్త సమస్య తొలగిపోవడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలు శుభ్రంగా మారడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కూడా పెరిగింది. "పరిశుభ్రమైన కాలనీ -- ఆరోగ్యకరమైన జీవనం" అనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల దర్నా

నాగారం, మార్చి 26:-( వాయిస్ టుడే) మేడ్చల్ జిల్లా లో ఎన్నో ఏళ్లుగా విద్యుత్ శాఖలో ఆర్టిసన్లుగా పనిచేస్తూ అధికారులు చేయలేని పనులు కూడా తమ భుజాల పైన వేసుకొని రేయి పగలు తేడా లేకుండా కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న తమకు అన్యాయం జరుగుతుందంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ఆర్టిసన్ లు గురువారం ధర్నాకు దిగారు, గత ప్రభుత్వం మాయమాటలతో తమకు అన్యాయం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆర్టిజన్ విద్యాహరతను బట్టి కన్వర్షన్ చేయాలని, ఏపీఎస్ ఈబి రూల్స్ అమలు చేయాలని, అర్హత గలవారిని ఆర్టిజన్ లుగా గుర్తించాలని, ఎస్ పిడిసిఎల్, ఎన్ పిడిసిఎల్ పరిధిలో పని చేస్తున్న అన్ మెన్ కార్మికులను ఆర్టిజన్ లుగా గుర్తించడం, పిసి రెట్ కార్మికులను జీవో నెం 11 ప్రకారం 30 రోజుల పనిదినాలు కనీస వేతనాలు కల్పించడం వంటి పలు డిమాండ్లను అమలు చేయాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ జేఏసీ చైర్మన్ ఎండి జహంగీర్, కన్వీనర్ శాగంటి సత్యం, కో ఛైర్మెన్ ఆంజనేయులు, కో కన్వీనర్ రామస్వామి, ఆర్టిజన్ లు ఇందిరా, సంగీత, రమేష్, ఆశా, సయ్యద్ అజీముద్దీన్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో సీసీ రోడ్డు ప్రారంభం

కుత్బుల్లాపూర్ మార్చ్ 26(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ విలేజ్, ఇంద్రన్న కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా సదురు అధికారులతో మాట్లాడి జిహెచ్ఎంసి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని సీసీ రోడ్లను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాలనీ నిర్మాత కుంచెల సైదప్ప, కుంచల రాము, సరళ, లక్ష్మన్న, పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, సభావత్ రామచందర్ నాయక్, క్యాంటీన్ నాగరాజు వెంకట్ రెడ్డి, గట్టయ్య, ఆనంద్, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ పంతులు, సంపత్ పంతులు, వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, విష్ణు, రామకృష్ణ, మల్లేష్, రజినీకాంత్, నాని, ప్లంబర్ శీను, మోహన్, శ్రీను, మహేష్, కనకరాజు, వెంకటలక్ష్మి, సత్యవతి, రమణబాబు, రాయుడు, కుంచాల, పాల బిందెల శ్రీనివాస్, శేఖర్ గుప్తా మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రోబో ఫ్యూజన్ ఫెస్ట్

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి



నాగారం, మార్చి 26:-(వాయిస్ టుడే) మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ మేడిపల్లిలోని శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన రోబో ఫ్యూజన్ ఫెస్ట్ గురువారం ఘనంగా జరిగింది. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) మరియు రోబోటిక్స్ రంగాల్లో పట్టు సాధించాలని, వింగ్స్ ఆఫ్ ఇన్నోవేషన్ నినాదంతో విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ కార్యక్రమం అభినందనీయమని, ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులను భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని, విద్యార్థులు తయారు చేసిన రకరకాల రోబోటిక్ మోడల్స్ తమను విశేషంగా ఆకట్టుకున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శంభోజు రమేష్ బాబు, చైర్ పర్సన్ శంభోజు శ్రీలత , అకడమిక్ కోఆర్డినేటర్ విశాల్, ఇంచార్జి అశ్ర, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం : బి కే ఆర్

కుత్బుల్లాపూర్ మార్చ్(వాయిస్ టుడే ): నియోజకవర్గంలోని 294 పోచంపల్లి కొల్తూరి ఐలమ్మ గండి మైసమ్మ 60 గజాలు ఇందిరమ్మ కాలనీ సాజిదా బేగం ,అశోక్ యాదవ్ ,296 ఎస్ దీప గాగిలాపూర్ పరిధికి చెందిన వారు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి సంప్రదించారు వెంటనే స్పందించిన కిషోర్ రెడ్డి సీఎం సహాయనిధి (సీఎంర్ఫ్ ) ద్వారా 60.000 చెక్కులు ఆర్థిక సాయం మంజూరు చేయించారు ఈ మంజూరు పత్రాలను 294 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరమని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తానని తెలియజేశారుఈ కార్యక్రమంలో 294 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎ ఆర్ సాదు యాదవ్ నాచారం కృష్ణ మహేష్ ముదిరాజ్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.



# నాగారంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

నాగారం, మార్చి 26:-(వాయిస్ టుడే) మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ లో వార్డు 5 నాగారం డివిజన్ పరిధి ఈస్ట్ గాంధీనగర్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. తమకు ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇళ్ళు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# నాచారంలో చలివేంద్రం ఏర్పాటు

నాగారం, మార్చి 26:-(వాయిస్ టుడే): వేసవిలో ప్రజమ దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రకాష్ రెడ్డి ని చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. నాచారం ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, జి కృష్ణ రెడ్డి, కాప్రా సాయి, మహేష్ యాదవ్, ఎం శ్రీనివాస్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంర్ఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.

దూలపల్లి వాసులు మేఘన దప్పు రూ .30,000/-

జీడిమెట్ల వాసులు వీరమళ్ళ శ్రీ రాములు రూ. 60,000/-

కుత్బుల్లాపూర్ వాసులు సావిత్రి మానెనూర్ రూ. 41,000/-

బహదూర్ పల్లి వాసులు ఆర్. సతీష్ రూ. 55,000/-

దూలపల్లి వాసులు తుడుము రాజ్ కుమార్ రూ.17,500/-

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాచారం ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు




నాచారం (వాయిస్ టుడే):నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాచారం మరియు హెచ్ఎంటీ నగర్ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ అభివృద్ధి పనులు మరియు ప్రజా మద్దతుతో రాబోయే ఎన్నికల్లో రెండు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. వి.ఎస్. ప్రకాశ్ రెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసించారు. పేద ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమమని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, జి కృష్ణ రెడ్డి, సాయి, మహేష్ యాదవ్, ఎం శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అశ్వత్థామ రెడ్డి, భావన గౌడ్, సునీల్ రెడ్డి, యూసుఫ్, కృష్ణ యాదవ్, నర్సింగ్ రావు, సుధాకర్ రెడ్డి, షరీఫుద్దీన్, ఫిరోజ్, రేవంత్, షాహిద్, పాషా, నరేష్, నరేష్, రఘు, కృపాకర్, రాజేష్, శశి, బాల్‌రాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఉమ, సునీత, సుష్మిత, మమత, విజయమ్మ, యాస్మీన్ పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నిసంగి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా మేడబోయిన యాదగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నిసంగి విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా ఎస్.శారద, ప్రధాన కార్యదర్శిగా మేడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రటరీగా ఉడుత సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎం. వసంతరాణి, క్రీడల కార్యదర్శిగా గాదేపాక శంకర్, లైబ్రరీ సెక్రటరీగా సామ రాజేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పాదరాజు ఉమా శంకర్ రావు, ఏం. రామచంద్రయ్య, పి.సౌమ్య లు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి జిట్ట భాస్కర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ లో న్యాయ వాదుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని ఆయన అన్నారు. తనను న్యాయవాదులు ఏ నమ్మకం తోటైతే ఎన్నుకున్నారో.. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు అయ్యే కోర్టు భవనాన్ని త్వరలో పూర్తి చేసేందుకు హైకోర్టుకు వెళ్లి త్వరితగతిన పనులు చేపట్టేందుకు,నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 27 మార్చి 2026



## కుక్క కాటుకు గురైన బాలుడికి మెరుగైన చికిత్స కోసం కృషి చేస్తాం

**మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**

**కుక్కకాటు గురైన బాలుడు వైద్య కోసం ప్రభుత్వం నుంచి 50 వేలు అందజేత**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ 31వ వార్డు తారక రామారావు నగర్ లో గురువారంరోజు సాయంత్రం ఇమాన్ష్ అనే బాలునిపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటనపై భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ వెంటనే స్పందించి ఏరియా హాస్పిటల్ చేరుకొని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచన మేరకు బాలునికి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ యశోద ఆస్పత్రికి తరలించడం జరిగింది. వెంటనే జిల్లా కలెక్టర్,ఆర్డిఓని ఎమ్మార్వోని మున్సిపల్ కమిషనర్ని ఏరియా హాస్పిటల్ కి పిలిపించి గాయపడ్డ బాలునికి మెరుగైన చికిత్స అందించాలని,ఎంత ఖర్చైనా ప్రభుత్వం నుండి ఏర్పాటు చేసి బాలునికి సరైన వైద్యం చేసే విధంగా తగుచర్యలు వెంటనే తీసుకోవాలని అధికారులు చెప్పడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మున్సిపల్ కమిషనర్ రామలింగం తో మెరుగైన వైద్యం అందించడం కోసం తక్షణమే 50 వేల రూపాయలు 31వ వార్డు కౌన్సిలర్ బర్రె సంఘవి కరుణాకర్ కి అందచేయడం జరిగింది అదేవిధంగా భువనగిరి పట్టణంలో వీధి కుక్కల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లలను ఒక్కరిని బయటకు పంపకుండా తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరడం జరిగింది.

## నరాల బలహీనతలపై జాగ్రత్తలు అవసరం

**న్యూరో సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ టివి శ్రీనివాస్**

షాద్ నగర్,మార్చి 26: వాయిస్ టుడే : ఉరుకులు.. పరుగుల జీవితంలో మనిషి తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం విస్మరిస్తున్నాడని.. అది అత్యంత ప్రమాదకరమని సాయి కృష్ణ న్యూరో హాస్పిటల్ చీఫ్ స్పైన్, న్యూరోసర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ టివి శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్, కాచిగూడ లోని సాయి కృష్ణ న్యూరో హాస్పిటల్ లో నరాల సంబంధ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నరాల సంబంధ వ్యాదులతో చాలా మంది తనువు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నరాల జబ్బులపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. చిన్న చిన్న వ్యాయామాలు, చిట్కాలు పాటించి తమను తాము రక్షించుకోవాలని చెప్పారు.

**29న షాద్ నగర్‌లో ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరం**

సాయికృష్ణ న్యూరో హాస్పటల్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన ఆదివారం షాద్ నగర్ అల్కాపురి కాలనీ, పరిగి రోడ్ లోని శ్రీ వరద న్యూరో క్లినిక్ లో ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు న్యూరో సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ టివి శ్రీనివాస్ తెలిపారు. తలనొప్పి, పక్షవాతం, మూర్చవ్యాది (ఫిట్స్), నరముల బలహీనత, తలలో కణితి, నడుము నొప్పి, మెడనొప్పి, వెన్నముక సమస్యలు, కీళ్ళు, మెకాళ్ల నొప్పులకు ప్రముఖ వైద్య నిపుణులచే వైద్య సలహాలు, ఉచితంగా వైద్య పరీక్షలు, ముందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు సెల్: 970515033 లో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ టివి సిద్ధార్థ్, న్యూరోలజి డాక్టర్ చంద్రకాంత్ తాప్సీ, డ్డార్ పి.శరత్ చంద్ర, ఆర్థోపెడిక్ డాక్టర్ ఆర్.శ్రీధర్ రెడ్డి, హెడ్ అండ్ నెక్ సర్జన్ డాక్టర్ శ్రేయా మహేంద్ర, డాక్టర్ విశ్వనాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

**సీత అమ్మవారిని పెళ్ళికూతురు, రాములవారిను పెళ్ళి కొడుకు**

నాచారం (వాయిస్ టుడే )సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిపేందుకు నాచారం లోని శాంతి గార్డెన్స్ అపార్ట్మెంట్ వాసులు భక్తులు, కళ్యాణ మండపాన్ని తోరణాలు, విద్యుద్దీపాలతో అలకరించారు. ఒక కుటుంబం సీత అమ్మవారిని పెళ్ళికూతురు చేయగా మరో కుటుంబం రాములవారిను పెళ్ళి కొడుకు గా సిద్ధం చేశారు. పెళ్లి వేడుకల్లో నిర్వహించే పసుపు దంచడం, ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కళ్యాణోత్సవం ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## క్యాసినో వ్యాపారం పేరుతో.. రూ.10.30 కోట్ల మోసం

హైదరాబాద్: క్యాసినో వ్యాపారం చేద్దామని నమ్మించిన దంపతులు అమెరికాలో ఉండే హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నుంచి నగదు కొట్టేశారు. బాధితుడు సీసీఎస్ పోలీసులను ఆశ్రయించగా నలుగురి మీద కేసు నమోదైంది. హుమాయూన్‌నగర్‌కు చెందిన కె.కరుణాకర్‌రెడ్డి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. 2021లో నగరానికి వచ్చిన సమయంలో తెలిసిన వారి ద్వారా మణి వరప్రసాద్, మణి నాగమణి దంపతులు పరిచయమయ్యారు. క్యాసినో కమర్షియల్ బిజినెస్ పేరుతో పెట్టుబడి ప్రతిపాదనను ఆ దంపతులు వివరించి, భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. కరుణాకర్ దగ్గర డిసెంబరు 2021 నుంచి నవంబరు 2022 వరకు దశలవారీగా రూ.10.30 కోట్లు వసూలు చేశారు. త్వరలోనే లాభాలు వస్తాయని చెప్పినా అసలు కంపెనీయే ప్రారంభించలేదు. కరుణాకర్ ఎన్నిసార్లు అడిగినా స్పందించడం మానేశారు. గట్టిగా అడిగితే దురుసుగా ప్రవర్తించేవారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. దంపతులకు ముదావత్ వెంకటేశ్వర్లు నాయక్, పెద్దకురవ శ్రీశైలం సహకరించినట్లు తేలడంతో వారిపైనా కేసు నమోదు చేశారు.

# ఏ నమ్మకంతోటైతే నన్ను గెలిపించారో.. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా...

# న్యాయవాదులకు సహాయ సహకారాలు అందజేస్తా

**- భువనగిరి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నిసంగి విద్యాసాగర్**







యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రటరీల పదవులకు హోరాహోరి పోటీతో ఉత్కంఠత నెలకొన్నది. భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ముగ్గురు పోటీ చేయగా తమ సమీప అభ్యర్థిపై నిసంగి విద్యాసాగర్ కు 62 ఓట్లు రాగా తమ సమీప అభ్యర్థి పై రెండు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన మేడబోయిన యాదగిరికి 102 ఓట్లు రాగా తమ సమీప అభ్యర్థులపై 54 ఓట్లతో గెలుపొందారు. జాయింట్ సెక్రటరీగా పోటీ చేసిన ఉడుత సురేష్ కు 79 ఓట్లు రాగా తమ సమీప అభ్యర్థి పై ఆరు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండు మూడు పర్యాయాలు పోటీ చేసి అదే రెండు ఓట్లతో పరాజయం పాలయ్యానని, నేడు అదే రెండు ఓట్లతో నా విజయానికి కారణం..నా ఆత్మీయ న్యాయవాదులే అని వారికి నేను ఎంతో రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బార్ కౌన్సిల్లో సహచర న్యాయ వాదుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని ఆయన అన్నారు. తనను న్యాయవాదులు ఏ నమ్మకం తోటైతే ఎన్నుకున్నారో.. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. న్యాయ వాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు అయ్యే కోర్టు భవనాన్ని త్వరలో పూర్తి చేసేందుకు హైకోర్టుకు వెళ్లి త్వరితగతిన పనులు చేపట్టేందుకు,నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. న్యాయ అధికారుల ఆదేశాలు, సీనియర్ న్యాయవాదులు, మహిళ న్యాయ వాదులు, యంగ్ డైనమిక్ న్యాయవాదుల సూచనలు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో కోర్టులో అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు కృషి చేసిన న్యాయవాదులందరికి కూడా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మేడబోయిన యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు కృషి చేసిన న్యాయవాదుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సభ్యులమంతా ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా విజయం సాధించిన ఉడుత సురేష్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ లో న్యాయ వాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సభ్యులమంతా కలిసిమెలిసిగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు కృషి చేసిన న్యాయవాదులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.



## అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

**డాక్టర్ కె వి. కృష్ణారావు**

ఖమ్మం, మార్చ్26 ( వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవెల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డే బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## బీబీపేటలో పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం



కామారెడ్డి మార్చి 26: (వాయిస్ టుడే ): బీబీపేట మండలంలోని (తిమ్మయ్య గారి సుశీల నారాయణ రెడ్డి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనర్లపై జరుగుతున్న నేరాలు, ప్రేమ పేరుతో మోసాలు, సైబర్ నేరాలు, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ సూపరిండెంట్ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, బీబీపేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ విజయ్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితరాలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చిన్న పొరపాటు వల్ల జీవితాలు నాశనం కావచ్చని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రుల మాటను గౌరవిస్తూ, మంచి లక్ష్యంతో చదువుపై దృష్టి పెట్టాలని వివరించారు.

పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీ సాయిలు మాటలు, పాటల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఆసక్తికరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీబీపేట ఏఎస్‌ఐ శ్రీ సుబ్రహ్మణ్యం, పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీ రవీందర్ రెడ్డి, కామారెడ్డి షీ టీమ్ సభ్యురాలు డబ్ల్యూపీసీ సౌజన్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1930, షీ టీమ్ సంప్రదింపు నంబర్ 8712686094, అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పోలీసులు సూచించారు.



## నాటక రంగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**

వేములవాడ, మార్చి 26 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణం లోని పద్మశాలి సంఘం మార్కండేయ నగర్ లో బుధవారం రాత్రి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాట్య కళామండలి గుండన్నపల్లె వేములవాడ కళాకారులచే శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్ర నాటకము ముగింపు నాటక ప్రదర్శన కార్యక్రమము నకు విచ్చేసిన తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం ఌఖీ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, మాజీ కౌన్సిలర్ గూడూరు మధు, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు ,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్, నాట్య కళామండలి నిర్వాహకు లందరూ కలసి జ్యోతి వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ముగింపు నాటక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ, గత 32 సంవత్సరాలు గా ప్రతి సంవత్సరం నాటక కళా మండలి వారి ప్రదర్శన కార్యక్రమము క్రమం తప్పకుండా నిర్వహించడం చాలా సంతోషం, నాటకరంగ కళాకారులను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకొని కళాకారులకు జీవనోపాధి కల్పించాలి, ప్రాచీన కళలు కనుమరుగు కాకుండా చూడాలని కోరుచున్నాము. ముఖ్యపాత్రదారులు పుప్పాల దేవయాచార్యులు నారదుడు, వేములవాడ దుర్గయ్య చారి ఆత్రియముని, చందనం జగన్ చారి బ్రహ్మ ,పుప్పాల శ్రీనివాసచారి విష్ణు సనుగుల నాగభూషణం ఆనంద భైరవుడు, శానకొండ మల్లేశం చారి భూదేవి ,వేములవాడ శంకరయ్య చారి లక్ష్మీదేవి, మర్రిపల్లి శ్రీనివాసాచారి శంకరుడు ,నేరెళ్ల రవి అచ్చమాంబ వారితోపాటు 20 మంది కళాకారులు గత రెండు రోజుల నుండి తమ అద్భుత నటనలతో కళలకు జీవం పోసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు అన్నారు నాటక రంగ కళాకారులకు, తిలకించిన ప్రేక్షక మహానుభావు లందరికీ రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు. తస్మాత్ జాగ్రత్త

**సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



సిరిసిల్ల, మార్చి 26 (వాయిస్ టుడే) సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 22 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులు గురువారం రోజు కోర్టులో ప్రవేశపెట్టగా ముగ్గురికి ఒక్కొక్కరికి 1000 రూపాయలు, ఇద్దరికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు,10మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయలు, ఒక్కరికి 2500 రూపాయల జరిమాన, 05 గురికి ఒక్కొక్కరికి 5000, ఒక్కరికి 7000 రూపాయల జరిమానల చొప్పున విధిస్తు మేజిస్ట్రేట్ జయ శ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు ట్రాఫిక్ ఎస్.ఐ దిలీల్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితంద్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి

**- భక్తులకు ఆ సౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు**

**- పోలీస్ సిబ్బందితో పటిష్టం భద్రత**



వేములవాడ, మార్చి 26 (వాయిస్ టుడే): దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణా మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఏటా నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణానికి వేములవాడ రాజన్న ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామివారికి పంచోపనిషత్ విధానంలో అభిషేకం నిర్వహించారు. శ్రీ రామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి, పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు ఘనంగా జరిపారు.

శ్రీ సీతా చంద్రరామ స్వామి నవరాత్రోత్సవాల్లో భాగంగా యాగశాలలో పుణ్యాహవచనం, మూలమంత్ర హోమం, స్వామివారి పరివార దేవతల హోమాలు నిర్వహించారు. అనంతరం యాగశాల ప్రవేశం చేసి అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి కన్యాదాతలుగా మరింగంటి విజయసారథి--కర్ణ దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు ఈ పూజా కార్యక్రమాల ఆచార్యులుగా నిర్వహించారు. శ్రీరామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీరామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శంకరమఠంలో రామాయణ ప్రవచనం నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. రాజన్న ఆలయం అభివృద్ధిలో భాగంగా నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా శాస్త్రోక్తంగా ఎలాంటి లోటు లేకుండా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. వసంత రుతువు చైత్రశుద్ధ నవమి పునర్వసు నక్షత్ర యుక్తమైన అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి ఏటా వేములవాడ రాజన్న ఆలయంలో ఘనంగా నిర్వహిస్తుంటారు. శ్రీరామనవమి రోజున జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని రాజన్న ఆలయ ఆవరణలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. హరి హర క్షేత్రంలో ఉత్సవ మూర్తుల కు కళ్యాణ ఉత్సవం జరపడం ఇక్కడ విశేషం వేములవాడ లో జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని చూసేందుకు తెలంగాణ జిల్లాలో నుండి కాకుండా మహారాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ చెందిన వారు కాకుండా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలివచ్చి శ్రీ సీతారాముల కల్యాణాన్ని తనివి తీర చూడాలని, వివిధ ప్రాంతాలకు చెందిన శివపార్వతులు, జోగినీలు, వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణ జపిస్తూ స్వామి వారి మొక్కలు చెల్లించుకుని శివుడిని తమ నాథుడిగా భావించి వివాహం చేసుకుంటారు. ఉదయాన్నే శివయ్యను దర్శించుకొని, శ్రీ సీతారాముల కళ్యాణం జరిగే స్థలానికి చేరుకొని స్వామివారి కల్యాణాన్ని చూడాలని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన జోగినిలు, శివపార్వతులు అందంగా ముస్తాబై పెళ్లి పీటలు ఎక్కుతారు. పట్టు వస్త్రాలను ధరించి, పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించుకొని సీతా రాముల కళ్యాణం జరిగే సన్నిధికి చేరుకుంటారు. శ్రీ రాములవారు సీతమ్మకు తాళి కట్టే సమయంలోనే , జోగినీలు శివపార్వతులు శివుడు తమను వివాహం చేసుకున్నట్లు భావించి ఒకరి పై ఒకరు తలంబ్రాలు పోసుకుంటూ వివాహం అయినట్లు భావిస్తారు. శ్రీరామ నవమిరోజు జోగినీలు శివయ్యను పరిణయం ఆడుతారు.



## ద్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన మందు బాబులకు జరిమానాలు

### - టౌన్ సి.ఐ వీరప్రసాద్

వేములవాడ, మార్చి 26 (వాయిస్ టుడే ) : వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 112 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా 86 మందికి ఒక్కొక్కరికి 5000, 26 మందికి 2000 జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. సి.ఐ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మున్సిపల్ పాలక వర్గ తొలి సమావేశం

### - 32 అంశాల ఏకగ్రీవ ఆమోదం



జమ్మికుంట మార్చి 26 (వాయిస్ టుడే) : జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం అత్యవసర సమావేశం కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన వేసవి కాలంలో నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు బోర్ ల రిపేర్, వాటర్ ట్యాంక్ ల ఏర్పాటు, పారిశుధ్య, వాటర్ సప్లై , ఆఫీస్ సిబ్బంది 2026-27 ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపు, అన్ని పార్కులలో లైటింగ్ ఏర్పాటు , స్ట్రీట్ లైట్స్ కోనోగోలు , హమాలి సంఘశీ కార్మికులకు టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు చేయుట వంటి 32 అంశాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు తెలిపిన వార్డులలో ఉన్న సమస్యలను, పారిశుధ్య కార్మికులు వార్డుకు ఇద్దరు కాకుండా మూడు వార్డుల కార్మికులను ఒకే సారి గ్యాంగ్ వర్క్ కేటాయించి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లి, వార్డులలో పేరుకుపోయిన ప్రతి సమస్యను పాలకవర్గం సమక్షంలో పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ ఎ డి అహ్మద్ , మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ. రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక ,సీనియర్ అసిస్టెంట్ వాణి, ఆర్ ఐ భాస్కర్ ఎస్ ఐ మహేష్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

## వరల్డ్ లార్జెస్ట్ పార్టీ బిజెపి

**గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా బిజెపి విస్తరించింది.**

**కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేశాం**

**గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేస్తాం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్, మార్చి 26(వాయిస్ టుడే): నేషన్ ఫస్ట్,పార్టీ నెక్స్ట్,సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతంతో,ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా,వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా, తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరిం చిందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.కరీంనగర్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని గుండి హనుమాన్ వద్ద నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దె,పార్టీ జెండా ఆవిష్కరణ ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రపదమంగా డివిజన్లో కాషాయ జెండా ఎగి రిందని, కార్పొరేటర్ గా సత్య నారాయణ రెడ్డి ఘన విజయం సాధించి,డివిజన్లో పార్టీ జెండా గద్దెను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు.నేడు బీజేపీ గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. బిజెపి మోది సర్కార్ పాలనతోనే నేడు దేశం సుభిక్షంగా ఉందన్నారు.ప్రపంచంలోని అనేక దేశాలు,అగ్రరాజ్యాలు యుద్దాలతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వం సుస్థిర పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు నేడు మోడీ ప్రభుత్వ పాలన విధానం దిక్సూచిగా మారిందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువు స్థాయికి చేరుకుందన్నారు.దేశ భవిష్యత్తు కోసం,ప్రజల సంక్షేమం,అభివృద్ధి, భద్రత కోసం బిజెపి నిరంతరం ఆలోచిస్తుందన్నారు.కానీ దేశంలోని అనేక పార్టీలు మాత్రం బిజెపి విధానాలకు భిన్నంగా ఉంటాయని, ఆయా పార్టీలు,మనం బాగుంటే చాలు,మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే స్వార్ధంతోనే నేటికీ రాజకీయాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. భవిష్యత్తు అంతా బిజెపి దేనని,కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేసినట్టే, గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీమేయర్ వై. సునీల్ రావు,వెస్ట్ జోన్ అధ్యక్షులుజాడి బాల్ రెడ్డి,అధికార ప్రతినిధి ఊగేల సుధాకర్ పటేల్,నాయకులుగుజ్జ శ్రీనివాస్, డివిజన్ వాసులు అట్ల జగన్ రెడ్డి, కుటాడి శ్రీనివాస్,విష్ణు వర్ధన్, ప్రశాంత్, స్వామి,ఆంజనేయులు, గంగసాని మునీన్దర్,దాసరి రాజి రెడ్డి, పాల్గొన్నారు.



## రాములోరి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: ప్రణవ్

**- కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు.పట్టువస్త్రాల సమర్పణ.**

**- ఇల్లందకుంట ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రణవ్.**

**- రైస్ మిల్లర్లు,పారాబాయిల్డ్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.వారికి ధన్యవాదాలు తెలిపిన ప్రణవ్.**

**- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.**

ఇల్లందకుంట మార్చి 26 (వాయిస్ టుడే): అపర భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే కళ్యాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవపందిళ్ళు,త్రాగు నీటి వసతి కల్పించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి,కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్,ఆలయ ఈఓ సుధాకర్,చైర్మెన్ రామారావు, డైరెక్టర్లు,స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణానికి సుమారు లక్ష మంది హాజరవుతారనీ అంచనా వేశామనీ,జమ్మికుంట నుండి ఇల్లందకుంట వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. జమ్మికుంట రైస్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో ఉచిత మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణానికి మంత్రి పొన్నం హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.కళ్యాణానికి వచ్చే వాహనదారులకు పార్కింగ్ సంబంధించి పోలీసు శాఖ అధికారులు ఇప్పటికే మార్కింగ్ ఇచ్చారని అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,మండల అధ్యక్షుడు పెద్ది కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం..**

వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ప్రతి సంవత్సరం రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు : ప్రణవ్

**- డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.**

**- ఇప్పటికే మంత్రులకు ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యపై వివరణ**

**- త్వరలో సీఎంను కలుస్తా,శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా**




హుజురాబాద్ మార్చి 26 (వాయిస్ టుడే): ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏరోజు చేయబోదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలుపుతూ గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. కాసేపు వారితో కలిసి దీక్షస్థలిపై కూర్చున్నారు.ఈ సమస్యకు ప్రణవ్ వారధిగా ఉండి పరిష్కారం చూపెట్టాలని అఖిలపక్ష నాయకులు కోరారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై వివరించామని ప్రజలకు హాని చేసే ఏ పనిని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒప్పుకోదని,డంపింగ్ యార్డు వలన ప్రజలకు తలెత్తే సమస్యలను అధికారులకు వివరించామని,వివిధ కార్పొరేషన్,మున్సిపల్ నుండి వచ్చే చెత్త వలన చెడు పరిమాణాలు ఎదురవుతాయని అన్నారు.హుజూరాబాద్ డంపింగ్ యార్డు వద్దని జనాలు నివాసం లేని చోట నిర్మించుకోవాలని సూచించమని అన్నారు.ఈ ప్రతిపాదన 2022 లోనే చేశారని అప్పుడే అప్పటి నాయకులు అడ్డుకుంటే ఈ పరిస్థితి ఉండబోయేదని అన్నారు.ఈ సమస్య పార్టీలకు అతీతంగా సామరస్యంగా హుజూరాబాద్ భవిష్యత్ కోసం కృషి చేయాలని,దీనికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి ఉత్సవాలకు 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 26 (వాయిస్ టుడే) శుక్రవారం రోజున (27 తేదీ) వేములవాడ రాజన్న క్షేత్రం లో జరిగే సీతారాముల కళ్యాణోత్సవంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందర్భం గా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రాముల వారి కళ్యాణం సందర్భంగా వేములవాడ రాజన్న క్షేత్రానికి భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, ఇన్‌చార్జ్ అధికారులు తమ క్రింది సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి, ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని ఎస్పీ సూచించారు. ఈనెల 28వ తేదీ శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రాజీ పడదగిన కేసులను గుర్తించాలని సూచించారు. అలాగే, సంబంధిత కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తూ రాజీ కుదిరే విధంగా చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, సి.ఐ లు శ్రీనివాస్, వీరప్రసాద్, మొగిలి,ఎస్.ఐ లు పాల్గోన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 27 మార్చి 2026



## ఓటు హక్కు వినియోగించుకున్న సర్ధార్ రవీందర్ సింగ్

కరీంనగర్, మార్చి 26(వాయిస్ టుడే): బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్సీ , న్యాయవాది నారదాసు లక్ష్మణ్ తో కలసి కరీంనగర్ జిల్లా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,కరీంనగర్ నగర మాజీ మేయర్,58వ డివిజన్ కార్పొరేటర్ సర్ధార్ రవీందర్ సింగ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సర్ధార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కరీంనగర్‌లో నిర్వహిస్తున్న ఎన్నికలు న్యాయవాదుల ఐక్యతను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం,వారి హక్కుల పరిరక్షణ కోసం బార్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఎన్నికలు పారదర్శకంగా,ప్రశాంతంగా నిర్వహించబడటం అభినందనీయమని తెలిపారు.తన ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలోభాగస్వామిగా నిలిచారు.ఈ ఎన్నికల్లో గెలిచే నాయకత్వం న్యాయవాదుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.




## ముగిసిన ఏడు రోజుల ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

కరీంనగర్, మార్చి 26(వాయిస్ టుడే): జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్‌ఎస్‌ఎస్ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం నేటితో ముగిసినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఏడు రోజులపాటు శ్రమదానం, పచ్చదనం,పరిశుభ్రత కార్యక్రమాలను మరియు సామాజిక అవగాహన ర్యాలీలను చేపట్టడం అభినందనీయమన్నారు.ఈ శిబిరాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, ఏ.సి.ఓ. బి.సంపత్ కుమార్, ఏ.ఓ.బి.శ్రవణ్ కుమార్,ఎన్‌ఎస్‌ఎస్ మాజీ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్ గోపి కృష్ణ, డాక్టర్ ఎండి.అలీ ఖాన్ ఎన్‌ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు డి.సాగర్,బి.మహేష్,ఎన్. శ్రీనివాస్, డాక్టర్ ఎంఏ. సలీం అధ్యాపక బృందం మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## శాతవాహన విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులను ప్రారంభించాలి

### విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాలి

### ఏబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు

కరీంనగర్, మార్చి 26(వాయిస్ టుడే): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ ఆధ్వర్యంలో శాతవాహన విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులను ప్రారంభించి విశ్వవిద్యాలయాలన్ని బలోపేతం చేయాలి అని శాతవాహన యూనివర్సిటీఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ శాతవాహన విద్యాలయం 2009లో ఏర్పడి నుంచి కేవలం అరకొర వసతులతో,తక్కువ సంఖ్యలో కోర్సులను ప్రారంభించడం జరిగింది.అప్పటినుండి అనేక దఫాలుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొత్త కోర్సులను ఏర్పాటు చేయాలి,సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి అని విద్యార్థి సంక్షేమం దృష్ట్యా పోరాటం చేస్తూనే ఉన్నది.ఈ దశలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ కళాశాల, ఏం.ఫార్మసీ,లా కళాశాల వంటి కోర్సులు తీసుకురావడం పట్ల ప్రస్తుత ఉపకులపతి కృషి అభినందించదగ్గ విషయం.అయితే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సైన్స్ విభాగంలో ఎం.ఎస్సీ జువాలజీ,జియాలజీ, స్టాటిస్టిక్స్,మైక్రోబయాలజీ,బయోటెక్నాలజీ, ఫిషరీస్ వంటి కోర్సులను బీఈడీ,ఎంఏ హిందీ, సంస్కృతము,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్,లైబ్రరీ సైన్స్ వంటి కొత్త కోర్సులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను,పరిశోధన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థి చైతన్యానికి తోడ్పాటు నందించే విధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి డిమాండ్ ఉన్న కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా తీసుకురావాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసల విష్ణు,స్టేట్ హాస్టల్స్ కో-కన్వీనర్ నందు, శ్రీనివాస్,మహేష్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రి తరహాలో కరీంనగర్ మహాశక్తి ఆలయంలో అంగరంగ వైభవంగా

# సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు సన్నాహాలు

### భద్రాద్రి తరువాత ఆ స్థాయిలో ఏర్పాట్లుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం

### నవమి వేడుకల్లో పాల్గొననున్న బండి సంజయ్ దంపతులు



కరీంనగర్,మార్చి 26(వాయిస్ టుడే): తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు పేరు వినగానే ఠక్కున భద్రాచలం గుర్తుకొస్తుంది.అత్యంత అంగరంగ వైభవంగా భద్రాద్రిలో శ్రీ సీతారామచంద్రస్వామి దంపతుల పెళ్లి వేడుకలు జరుగుతాయి.వేలాది మంది భక్తులు ఆ పెళ్లి వేడుకలను స్వయంగా వీక్షించేందుకు ఎండను సైతం లెక్క చేయకుండా భద్రాద్రి వెళతారు.ఇప్పుడు భద్రాద్రి తరువాత ఆ తరహాలో సీతారామచంద్రస్వామి వేడుకలు జరిపేందుకు కరీంనగర్ వేదికగా మారింది.సాధారణ ప్రజలు నిర్వహించే పెళ్లి వేడుకల తరహాలోనే కరీంనగర్ లో రామయ్య,సీతమ్మ పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు.హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామీజీ ఆశీస్సులతో ముగ్గురమ్మలు కొలువైన శ్రీ మహాశక్తి ఆలయాన్ని రామయ్య, సీతమ్మ పెళ్లి వేడుకల కోసం అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.పెళ్లంటే పందిళ్లు,తప్పట్లు, తాళాలు,తలంబ్రాలు అనే నానుడిని నిజం చేస్తూ అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు.ఇక తప్పట్లు,తాళాలు సరేసరి.ఒకేసారి 25 వేల మంది భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా ఎల్ ఈడీ స్క్రీన్లను అమర్చారు.సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ వేద పండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేయనున్నారు. ఉదయం 9 గంటలకు సీతారామచంద్రుడి పెళ్లి వేడుకలు ప్రారంభం కానున్నాయి. వేడుకలు నిర్వహించే అర్చకులు సామాన్యులకు సైతం అర్ధమయ్యేలా ఒక్కో ఘట్టాన్ని వివరించనున్నారు.మధ్య మధ్యలో స్వామి వారికి గాన సేవ చేస్తారు.రామయ్య-సీతమ్మ పెళ్లి వేడుకల కోసం శ్రీ మహాశక్తి ఆలయాన్ని అత్యంత సుందరంగా పూలతో ముస్తాబు చేస్తున్నారు.తీరొక్క పూలతో దేవాలయాన్ని సుందరంగా అలంకరిస్తున్నారు.విద్యుత్ కాంతులతో ధగధగలాడేలా ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు.విశాలమైన పెళ్లి పందిరిని ఏర్పాటు చేసి పూలతో అలంకరిస్తున్నారు. ఎండాకాలం కావడంతో నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు, చిన్నారులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కూలర్లను ఏర్పాటు చేస్తున్నారు.వచ్చే ప్రతి ఒక్క భక్తుడి దాహార్తిని తీర్చేందుకు మంచి నీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచారు. శ్రీ మహాశక్తి ఆలయంలో సీతమ్మ-రామయ్య పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులకు భోజన,ప్రసాదాలు సైతం అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.దాదాపు 25 వేల మంది భక్తులు నవమి వేడుకలకు హాజరవుతారని అంచనా వేస్తున్న ఆలయ నిర్వాహకులు అందరికీ సరిపడా భోజనాలు,ప్రసాదాలను సిద్ధం చేస్తున్నారు. పెళ్లి సమయంలో ఏ విధంగా భోజనాలను సిద్ధం చేస్తారో,అదే తరహాలో మూడు రకాల కూరలు, సాంబార్, పెరుగు, స్వీట్, పులిహోర సహా ప్రత్యేక వంటకాలను వడ్డించేందుకు సిద్ధమయ్యారు.భక్తులకు భోజన సమయంలో క్యూ కట్టే పనిలేకుండా 5 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు.ప్రత్యేక వంటశాలను ఏర్పాటు చేసి రాత్రి నుండే వంటలు ప్రారంభించనున్నారు.కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో నిర్వహించే సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.శ్రీరామ నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ ఇబ్బందుల్లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.భక్తులందరికీ వేదపండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



## శిశుమందిర్‌లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్,మార్చి 26(వాయిస్ టుడే): శ్రీ రాముని మహోన్నత గుణాలను స్మరించుకుంటూ,ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టే సంకల్పంతో శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్త ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీ రాముడు సత్యం,కర్తవ్యనిష్ఠ, వినయం,పరస్పర గౌరవం వంటి విలువలను ప్రపంచానికి చూపించాడు.అదే విధంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం విద్యతో పాటు విలువలను బోధిస్తూ,సమాజానికి ఆదర్శ పౌరులను తీర్చిదిద్దడంలో విశేష పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం పరిధిలో 176 పాఠశాలలు,ద44,000 మంది విద్యార్థులు, 2,600 మంది ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, 5 లక్షలకు పైగా పూర్వ విద్యార్థులతో విశాలమైన విద్యా వృక్షంగా ఎదిగి దేశ అభివృద్ధికి తోడ్పడుతోంది అని ఉద్ఘాటించారు.శ్రీ సరస్వతీ విద్యాపీఠం మరియు శిశుమందిర్ పాఠశాలలు భవిష్యత్తులో కూడా విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తాయని పాఠశాల ప్రధానాచార్యులు రణధీర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నా రెడ్డి,మెచినేని దేవేందర్ రావు,తాటి రాజేశ్వర్ రావు,కొత్తూరి ముకుందం,శ్రీరామోజు రవి,గట్టు రాంప్రసాద్,ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు ఏఐ క్యాంపస్ ఆధ్వర్యంలో 10 రోజుల ఉచిత డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమం



రామడుగు,మార్చి 26(వాయిస్ టుడే): తెలుగు ఏఐ క్యాంపస్ ఆధ్వర్యంలో 10 రోజుల ఉచిత డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంస్థ పౌండర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ట్రైనర్ గజ్జెల అశోక్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా గ్రామీణ యువతకు ఉపయోగపడేలా రూపొందించబడింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో అవకాశాలు విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరం. ఈ కోర్సులో సోషల్ మీడియా మార్కెటింగ్, గూగుల్ అడ్స్,కంటెంట్ క్రియేషన్,లీడ్ జనరేషన్ వంటి ముఖ్యమైన అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించ బడుతుంది. ఎలాంటి ఫీజు లేకుండా పూర్తిగా ఉచితంగా ఈ శిక్షణ అందించబ డుతుందని తెలుగు ఏఐ క్యాంపస్ ఫౌండర్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ట్రైనర్ గజ్జెల అశోక్ తెలిపారు. “గ్రామీణ యువతకు డిజిటల్ నైపుణ్యాలు అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు సృష్టించడం మా ముఖ్య లక్ష్యం.ఈ శిక్షణ ద్వారా ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో ఆదాయం పొందే మార్గాలను నేర్చుకోవచ్చు” అని పేర్కొన్నారు. విద్యార్థులు, గృహిణులు, వ్యాపారులు,రియల్ ఎస్టేట్,సేల్స్ మరియు మార్కెటింగ్ రంగాలకు చెందిన వారు ఈ కార్యక్రమానికి అర్హులు.ఆసక్తి గల వారు వెంటనే సంప్రదించండి: 9989237381.ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు ఒక కొత్త దిశలో మార్గదర్శనం చేయడం తెలుగు ఏఐ క్యాంపస్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## టీబీ రహిత జిల్లాలో అందరూ భాగస్వాములు కావాలి

బోయినపల్లి మార్చి 26 (వాయిస్ టుడే) : టి.బి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి అనిత కోరారు. విలాసాగర్ లోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా గురువారం వైద్య శిభిరం నిర్వహించారు. మొబైల్ ఎక్స్ రే తో పరీక్షలు నిర్వహించారు. టీబీ బాధితులకు ప్రభుత్వం ప్రతినెల రూ. 1000 అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల కనకయ్య వైద్యాధికారి దేదీప్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగానికి ప్రాధాన్యత లేదా?

### రాష్ట్ర బడ్జెట్ ను సవరించి 30శాతం నిధులు కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజినీకాంత్




కరీంనగర్,మార్చి 26(వాయిస్ టుడే): రాష్ట్రంలో విద్యారంగానికి ప్రాధాన్యత లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని,బడ్జెట్ సవరించి కనీసం 30శాతం నిధులు విద్యరంగానికి కేటాయింపు చేయాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని,యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో అసెంబ్లీ సందర్భంగా ప్రజా పాలన పేరుతో పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్ట్ చేసింది.రాష్ట్రంలో సుమారు 9500 పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజులు పెండింగ్ ఉన్నాయని, గురుకులాలు,సంక్షేమ వసతి గృహాలు,కెజిబివిలు 70శాతం అద్దె భవనాలలో నడుస్తున్నాయని, యూనివర్శిటీలలో టీచింగ్,నాన్ టీచింగ్ ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.పేద విద్యార్థులు ఎస్సీ,ఎస్టీ,తరగతులు పేదలు చదువుకునే బెస్టు అవైలబుల్ స్కీం బకాయిలు కూడా 218 కోట్లు పెండింగ్ ఉన్నాయని వాటిని కూడా.తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ సమస్యలు పరిష్కారం చేయమంటే రేవంత్ రెడ్డి సర్కారు కూడా అహంకారంతో ముందస్తు అరెస్టులు పేరుతో పోలీసు రాజ్యం నడుపుతుందని అన్నారు.వారు నియమించిన విద్యా కమిషన్ రాష్ట్రంలో ఉన్న సమస్యలను ఓపెన్ గా బయట పెట్టిందని ఆయా సమస్యలు పరిష్కారం కావాలంటే కనీసం 18శాతం నిధులు కేటాయించాలని చెప్పిందని కానీ ఈ వినపడని ప్రభుత్వం ఆ సిఫారసులు పెడ చెవిన పెడుతుందని అన్నారు. ప్రజాపాలనలో అరెస్టులు ఉండవని చెప్పిన రేవంత్ రెడ్డి నిజమైన ప్రజాపాలన అయితే నిర్బంధ అరెస్టులు ఎందుకని సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. అసెంబ్లీ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వం చేతులను పోలీసులు తీవ్ర గాయాలు చేశారని పిడి గుద్దులు గుద్దుతూ, అమ్మాయిలపై కూడా విచక్షణ మరిచి దాడి చేయడాని ఆయన ఖండించారు. ఇప్పటికి అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు ఆకాష్,జిల్లా కమిటీ సభ్యులు సందేశ్,అక్షయ్, నాయకులు అంజి,రంజిత్,రాకేష్, కృప పాల్గొన్నారు.

# 27వ సారి రక్త దానం ప్లేట్లెట్స్ దానం చేసి ప్రాణాన్ని కాపాడిన జేసీ లక్ష్మణ్ వాడేకర్ జేసీఐ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షులు




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 26: నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, జేసీఐ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షుడు జేసీ లక్ష్మణ్ వాడేకర్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే 26 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన ఆయన, ఈరోజు 27వ సారి ప్లేట్లెట్స్ దానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడారు. భైంసా పట్టణంలోని దత్త సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సౌమ్య చాత గ్రామ అనే రోగికి అత్యవసరంగా ూం ప్లేట్లెట్స్ అవసరం ఏర్పడగా, విషయం తెలుసుకున్న వెంటనే లక్ష్మణ్ వాడేకర్ స్పందించి ఆస్పత్రికి చేరుకుని ప్లేట్లెట్స్ దానం చేశారు. రోగి పరిస్థితి విషమంగా ఉండగా, ఆయన చేసిన ఈ సేవ ప్రాణాధారంగా మారింది. ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసినా వెంటనే స్పందించే లక్ష్మణ్ వాడేకర్ , ఎప్పుడూ సేవా భావంతో ముందుంటారు. ఆస్పత్రుల్లో రక్తం కోసం బాధపడుతున్న రోగులను చూసి వెంటనే రక్తదానం చేయడం ఆయనకు అలవాటుగా మారింది. అంతేకాకుండా, ఆనందిత ఫౌండేషన్, ఇంపాక్ట్ మరియు జేసీఐ వంటి సంస్థల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ, యువతలో సేవాభావం పెంపొందిస్తున్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని యువతకు అవగాహన కల్పిస్తూ, మానవత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. లక్ష్మణ్ వాడేకర్ ఈ సేవా తపనకు స్థానిక ప్రజలు, స్నేహితులు మరియు వివిధ సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఆయనలాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, మరెంతో మందిని సేవా మార్గంలో నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సున్నపు పోశెట్టి, గదినం లక్ష్మణ్, రక్త నిధి కేంద్ర సహాయకుడు గోపాల్ జాదవ్ తదితులు పాల్గొన్నారు.



## నిర్మల్ పాఠశాలలో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 26: నిర్మల్ జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శ్రీరామనవమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన శ్రీ సీతారాముడు లక్ష్మణుడు ఆంజనేయస్వామి వేషధారణలతో ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమం కన్నుల పండుగ చేపట్టారు అనంతరం విద్యార్థ లు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులు నృత్యాలు చేస్తూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

### మంగాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ గౌడ్

నర్సాపూర్ : పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ వారికి లబ్ధి చేకూర్చేందుకు సీఎంఆర్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మంగాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ అన్నారు గురువారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంగాపూర్ గ్రామానికి చెందిన బంటు రవీందర్ గారికి 95 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని కృష్ణ గౌడ్ తెలిపారు లబ్ధిదారులు ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ నరసింహులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా విలువ చేసిన 54 సిలిండర్ లు స్వాధీనం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 26: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈదిగాశీ సమీపంలో గల సంతోష్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ డీలర్ ఇంట్లో సివిల్ సప్లై రెవెన్యూ అధికారులు సంయుక్తంగా గురువారం దాడులు చేపట్టారు. శాస్త్రి నగర్ లోని డీలర్ సంతోష్ నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 54 సిలిండర్లు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వినియోగదారులకు సరైన సమయంలో గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి. సదరూ డీలర్ పై కేసు నమోదు చేసి ఏజెన్సీని రద్దు చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.



## నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నికలో సీనియర్ న్యాయవాది శుభకరన్ విజయం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 26: నిర్మల్ పట్టణంలోని గురువారం బార్ అసోసియేషన్ పదవుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఈ ఎన్నికలలో నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడి పదవి కోసం ఇద్దరు పోటీ లో నిలవగా , సీనియర్ న్యాయవాది శుభకరన్ కు విరుద్ధ అభ్యర్థి అయిన లక్ష్మారెడ్డి పై 39 ఓట్ల ఆదిత్యంతో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా గెలిచిన అభ్యర్థికి పలువురు న్యాయవాదులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# షేక్ సైదులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 26: ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లూరు గ్రామంలో పలు కళాశాలలకు ప్రిన్సిపాల్ గా పనిచేసిన షేక్ సైదులు ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులను గురువారం నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ పరామర్శించారు. సైదులు సతీమణి కాసిం బేగం, కూతురు రేష్మ, బావమరిది కాసిం, కుటుంబ సభ్యులను కలిసి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మృతి విద్యారంగానికి తీరనిలోటని అన్నారు.

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల కేంద్రంలో సహకార డిగ్రీ కాలేజ్ మరియు సహకార జూనియర్ కాలేజ్ లను ఆయన ఆధ్వర్యంలో స్థాపించి మొట్టమొదటి ప్రిన్సిపాల్ గా పనిచేసి కళాశాల ఉన్నతికి ఎంతో తోడ్పడ్డారు. అదేవిధంగా 1994లో నిర్మల్ లోని ఎస్ఎస్ఆర్ జూనియర్ కాలేజ్, హై స్కూల్ ఆధ్వర్యంలో స్థాపించి మున్సిపల్ గా పని చేశారు. స్పెక్ట్రం కళాశాల ఎన్.బి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసి నిర్మల్ జిల్లా ప్రాంతంలో క్రమశిక్షణ కలిగి, అంకిత భావంతో నిస్వార్థంగా విద్య అభివృద్ధికి ప్రైవేటు రంగంలో కళాశాలను తీర్చిదిద్దడంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. నిర్మల్ జిల్లాలో ని విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా అనేక ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించుకోవడానికి మార్గదర్శకత్వం చేశారని, ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, సమాజం పట్ల బాధ్యతగా సత్ప్రవర్తన కలిగించి విద్యార్థుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఉత్తమ ప్రిన్సిపాల్ గా పేరుగాంచారని ఆయనను నిర్మల్ జిల్లా విద్యావంతులు, విద్యార్థులు, ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. 20 సంవత్సరాలుగా ఈ జిల్లాలో పనిచేసి వేలాది మందిని ప్రయోజకులుగా తీర్చి దిద్దిన ఘనత షేక్ సైదులు దని, ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. సత్యనారాయణ గౌడ్ వెంట భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు సుధాకర్, మాజీ సర్పంచ్ పి. రమేష్ కుమార్ ,ఎం శంకర్ ఉన్నారు.



## బాన్సువాడలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్‌ల ధర్నా

పిట్లం మార్చి 26 (వాయిస్ టుడే) : హైదరాబాద్/అమరావతి: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థల్లో సబ్‌స్టేషన్ల నిర్వహణ కోసం పనిచేస్తున్న సబ్‌స్టేషన్ ఆపరేటర్లు బాన్సువాడలో ధర్నా చేపట్టినారు సబ్‌స్టేషన్ ఆపరేటర్ పోస్టులు ప్రభుత్వ మంజూరు చేసిన కేడర్ పోస్టులేనని సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లలో 24 గంటల పాటు నిరంతర సేవలు అందించాల్సి ఉండటంతో ప్రభుత్వం నిబంధనల ప్రకారం అవసరమైన సిబ్బంది సంఖ్యను నిర్ణయించి పోస్టులను మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ఈ పోస్టులను విద్యుత్ సంస్థల కేడర్ బలం కింద గుర్తిస్తారని వివరించారు. అయితే పోస్టులు మంజూరైనప్పటికీ, శాశ్వత నియామక ప్రక్రియ ఆలస్యం కావడం, కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు, పని ఒత్తిడి పెరగడం వంటి కారణాలతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక పద్ధతుల్లో సిబ్బందిని నియమించి విధులు నిర్వహింపజేస్తున్నట్లు సమాచారం. తాత్కాలిక నియామకాల ద్వారా పనిచేస్తున్న వారు మంజూరైన ఖాళీల స్థానంలోనే విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారు శాశ్వత ఉద్యోగులుగా పరిగణించబడరని అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ ఆపరేటర్లకు విద్యుత్ సంబంధిత శిక్షణతో పాటు సాంకేతిక అర్హతలు అవసరమని, సబ్‌స్టేషన్ రీడింగ్స్ నమోదు, బ్రేకర్ల నిర్వహణ, పర్యవేక్షణ, షిఫ్ట్ విధులు వంటి కీలక బాధ్యతలు ఉంటాయని సంబంధిత అధికారులు వివరించారు. ఇదిలా ఉండగా, కొత్తగా నిర్మిస్తున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ల అవసరాల మేరకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త పోస్టులను కూడా మంజూరు చేస్తూనే ఉంటుందని సమాచారం. పోస్టుల మంజూరు, ఖాళీల వివరాలను విద్యుత్ సంస్థల వార్షిక నివేదికలు, నియంత్రణ మండలి ఉత్తర్వులు, అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా అధికారికంగా పొందవచ్చని సూచించారు.



## వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు నీటి కుంటల ఏర్పాట్లు

పిట్లం, మార్చి 26 (వాయిస్ టుడే) : కామారెడ్డి జిల్లా పిట్లం మండల సెక్షన్ పరిధిలోని నసర్‌లో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి రవికుమార్ తెలిపారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అడవుల్లోని నీటి కొరత కారణంగా వన్యప్రాణులు గ్రామాల వైపు రాకుండా ముందస్తు చర్యలుగా నీటి కుంటలను ఏర్పాటు చేసి నీటి నిల్వలు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన ప్రాంతాల్లో నీటి కుంటల శుభ్రపరిచే పనులు, నీటి నిల్వ ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామాల సమీపంలో వన్యప్రాణులు సంచరించకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అటవీ శాఖ సిబ్బంది పర్యవేక్షణ పెంచినట్లు ఆయన వివరించారు.

## శ్రీరామనవమి శోభాయాత్ర బందోబస్తు ఏర్పాటు



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 26 : శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం భైంసా పట్టణం లో జరిగే శోభాయాత్ర శాంతియుతంగా నిర్వహించేందుకు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయం ఎస్పీ జానకి షర్మిల గురువారం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలవకుండా సున్నితమైన ప్రాంతంలో ప్రత్యేక పహారా డ్రోన్ కెమెరాల నిగ్గ అనుమానస్పద వ్యక్తుల కదలికపై నిగ్గ ఉంచాలని అధికారులను ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల సిఐఎస్ఐలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన మామడ ఎస్సై అశోక్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) మార్చ్ 26 : నిర్మల్ జిల్లా: సమాజంలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ జీవితమే కాకుండా మరింత ఎక్కువ డబ్బులు పొందాలనే ఆశతో కొంతమంది ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారు. తాజాగా మామడ ఎస్సై లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. గురువారం పోలీస్ స్టేషన్ పై అవినీతి విరోధక శాఖ అధికారులు దాడులు చేపట్టారు. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ నుండి రూపాయలు 20,000 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు స్టేషన్ ఎస్సై తీగల అశోక్ ను రెడ్ హ్యాం డెడ్ గా పట్టుకున్నారు.

## జిల్లాలో ఇంధన కొరత లేదు.. పుకార్లను నమ్మొద్దు



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 26 : నిర్మల్ జిల్లాలో పెట్రోల్ డీజిల్ ఎల్పిజి గ్యాస్ ల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొన్ని పెట్రోల్ బంకుల మధ్య క్యూలైన్ కనిపిస్తున్న నీ పద్యంలో పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణమే సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఇంధ్ర కొరత ఉందంటూ వస్తున్నా వార్తలు పూర్తిగా అపోహ లేనినీ స్పష్టం చేశారు. అవసరం లేకపోయినా ప్రజలు బంకుల వద్దకు చేరుకోవడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతుందన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతుందని తెలిపారు.



## పిల్లల పుట్టినరోజున సేవా దృక్పథం చాటుకున్న అమరబోయిన దంపతులు

**గాయత్రీ మానసిక వికలాంగుల సదన్‌లో అన్నదాన కార్యక్రమం**

**పాల్గొన్న నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శ్రీవిద్య**

ఖమ్మం జిల్లా మార్చి 26 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామ వాస్తవ్యులు అమరబోయిన వీరబాబు -- రేణుక దంపతులు తమ కుమారులు ఆక్షేయకుమార్, కార్తికేయల పుట్టినరోజును పురస్కరించుకుని సేవా గుణాన్ని చాటుకున్నారు. ఆడంబరాలకు దూరంగా, నగరంలోని గాయత్రీ మానసిక వికలాంగుల సదన్‌లోని చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శ్రీవిద్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరు ఆక్షేయకుమార్, కార్తికేయలతో కలిసి కేక్ కట్ చేయించి, చిన్నారులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సదన్‌లోని పిల్లలకు భోజన వసతి కల్పించి, స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా పగడాల నాగరాజు మాట్లాడుతూ.. "సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు తమ ఇంట్లోని శుభకార్యాలను ఇలాంటి సేవా సంస్థల్లో నిర్వహించడం ఎంతో అభినందనీయం. వీరబాబు – రేణుక దంపతులు తమ పిల్లల పుట్టినరోజును అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది. మానవత్వంతో చేసే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదన్ నిర్వాహకులతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆత్మీయులు పాల్గొన్నారు. చిన్నారుల పుట్టినరోజును సార్థకం చేసిన వీరబాబు కుటుంబ సభ్యులను అక్కడి వారు ప్రత్యేకంగా అభినందించారు.



## మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు

నాగార్జునసాగర్,మార్చి 26 (వాయిస్ టుడే): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా గురువారం నాగార్జునసాగర్‌లోని నందికొండ మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.స్థానిక అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ శిబిరంలో ముఖ్యంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు,కార్యాలయ సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించారు.శిబిరానికి వచ్చిన వారికి బీపీ,షుగర్ వంటి పరీక్షలతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలపై తనిఖీలు చేశారు.పరీక్షల అనంతరం అనారోగ్య లక్షణాలు ఉన్న వారికి,ఉచితంగా మందులను పంపిణీ చేశారు.నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యే కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అలాగే మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది రవి కుమార్,సాయి భరద్వాజ్,వార్డు అధికారులు,బాలాజీ మరియు ఇతర సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్,హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ,హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి,లింగయ్య,తిరుమల చారి పాల్గొన్నారు.



## శ్రీరాం రాజేష్ ఆధ్వర్యంలో కొండా సుష్మిత పుట్టినరోజు వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 26 : కొండా దంపతుల రాజకీయ వారసురాలు కొండా సుస్మిత పటేల్ (చిట్టక్క ) జన్మదినం సందర్భంగా 34,35 డివిజన్ జీబుల అడ్డా వద్ద కాంగ్రెస్ నగర నాయకులు శ్రీరాం రాజేష్, పగడాల సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్యహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు హాజరై అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీరాం రాజేష్ మాట్లాడుతూ కొండ సురేఖ రాజకీయ వారసురాలైన సుస్మిత పటేల్ (చిట్టక్క) ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ రానున్న రోజుల్లో మంచి పదవులు రావాలని ఆశిస్తున్నట్లు కోరుకున్నట్లు తెలిపారు.

# వైభవంగా శ్రీరామనవమి ఏర్పాట్లు

**సాగర్ తీరాన వైభవంగా సీతారాముల కళ్యాణ**

**కోదండ రామస్వామి దేవాలయంలో వేడుకలకు సర్వం సిద్ధం**

**అర్చకులు కురుమేటి శ్రీపాద వెంకట శివ కుమార్ శర్మ**





నాగార్జునసాగర్,మార్చి 26 (వాయిస్ టుడే): శ్రీరామ నవమి వేళ సాగర్ పట్టణంలోని ప్రధాన కోదండ రామాలయం లో నేడు జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది.ఆలయ ప్రధాన అర్చకులు కురుమేటి శ్రీపాద వెంకట శివ కుమార్ శర్మ తెలిపారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ స్వామివారికి విశేష అలంకరణలు లోక రక్షకుడైన శ్రీరామ చంద్రుని పుట్టినరోజు మరియు కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభం కానున్నాయి.సీతారాముల ఉత్సవ విగ్రహాలను ముత్యాల పల్లకిలో ఊరేగించి, ప్రత్యేకంగా కళ్యాణ మండపంలో వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణని జరిపించనున్నారు.స్వామివారి కళ్యాణం కోసం భక్తులు సమర్పించిన ముత్యాల తలంబ్రాలను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. భక్తుల సౌకర్యార్థం నీడ కోసం టెంట్ల ఏర్పాట్లు వచ్చే భక్తులకు త్రాగునీటి ఏర్పాట్లు కళ్యాణం తిలకించడానికి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయినట్లు తెలిపార..ప్రతి భక్తుడికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందేలా ప్రణాళిక రూపొందించరు ఈ పవిత్రమైన వేడుకలో భక్తులు సకుటుంబ సమేతంగా పాల్గొని తరించాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శ్రీ కోదండ రామాలయం మొత్తం కూడా శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఆలయం మొత్తం కూడా రంగురంగుల విద్యుత్ దీపాల తోటి సుందరంగా అలంకరించారు.

## కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

**కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశంలో సోనియా మన్మోహన్ కీలక పాత్ర**

**పోలీసుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ,వాయిస్ టుడే: ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా సాధించిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వరంగల్ పశ్చిమనియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జరిగిన శాసనసభ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కీలక ప్రజా సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు అధిక శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో సుమారు 20 కోట్ల నిధులు కేటాయించి భూ సేకరణ చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశంలో సోనియా గాంధీ మరియు మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై అన్ని పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపాలని ఆయన కోరారు. మల్టీ జోన్ ప్రమోషన్లు,ఏఆర్ నుంచి సివిల్ విభాగానికి కన్వర్షన్ వంటి అంశాలు చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. 40 శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడం వల్ల పోలీసు సిబ్బందికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ప్రస్తావించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి దాదాపు 20 సంవత్సరాలు వెనుకబడిందని నాయిని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఈ సమస్యలను పరిష్కరించాలని సభ ద్వారా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.

## అమ్మాపురం సీతారాముల కళ్యాణోత్సవానికి తరలిరావాలి

**ఆలయ అర్చకులు అళాహరి శేషాచార్యులు**



తొర్రూరు , మార్చి 26 వాయిస్ టుడే : తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం జరిగే సీతారాముల వారి కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు అళాహరి శేషాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉదయం 11:00 గంటలకు ఎదుర్కోళ్ళు, 11:30 నిమిషాలకు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం, 29న సాయంత్రం 4:00 గంటలకు పారువేట (బండ్లు తిరుగుట), 30న సాయంత్రం 4:00 గంటలకు కొత్తగూడెం ద్వారా ఖానాపురంలో పారువేట (బండ్లు తిరుగుట), 31న ఉదయం 9:00 గంటలకు జీకే తండాలో పారువేట (బండ్లు తిరుగుట) కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ జరుపుకోవడం ఆనావయితీగా వస్తుందని, ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటారని పేర్కొన్నారు.



## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, మార్చి 26 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఆర్టిజన్,అనుమ్యాన్,స్పాట్ బిల్లర్స్,పీస్ రేట్ కార్మికుల సమస్యల పైన గురువారం తొర్రూర్ డివిజన్ ఆఫీస్ ముందు మహా ధర్నా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథి గా టి.ఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్ గారు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఒకేరులు ఒకే వ్యవస్థ అమలు చేయాలని ఆర్టిజన్ కార్మికులందరికీ కన్వర్షన్ ఏపీ ఎస్వీబీ రూల్స్ వర్తింప చేయాలని అన్ మ్యాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని జీవో నెంబర్ 11 ప్రకారం గా కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు కన్వీనర్ బంధారపు శ్రీనివాస్ కొ చైర్మన్ పి నాగరాజు కొ కన్వీనర్ రమేష్ జి హరిప్రసాద్ మరియు ప్రకాష్,మందవీరన్న,శ్రీను,వెంకన్న,ఎల్ల గౌడ్, జ్యోతి, సంధ్య, రవీందర్, రవికాంత్, పుల్లయ్య, హరీష్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శ్రీరాముని ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు, మార్చి 26 (వాయిస్ టుడే) : విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముని ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శారదాదేవి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు మరియు నాటక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరాముని ఆదర్శంగా తీసుకొని తిల్లిదండ్రులను,గురువులను, సమాజాన్ని గౌరవించి గొప్పవారిగా ఎదగాలని కోరారు.రామునిగా వరుణ్,సీతగా ఖుషీ, లక్ష్మణ్ గా ఆశ్రీత్,హనుమాన్ గా మదిదీప్, రావణునిగా వికాస్ లు అవతారాలలో ఆలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమలదేవి, రాయలు, రేణుక దర్గా హుస్సేన్, కోరివి రోజా, మమత, పల్లవి పాల్గొన్నారు.

# చారిత్రాత్మక దేవాలయంపై దేవాదాయ శాఖ నిర్లక్ష్యం

**అభివృద్ధికి నోచుకోని రంగశాయిపేట రామాలయం.**

**దేవాలయ భూముల లెక్కలు చూపని ట్రస్టీ బాధ్యులు**

**ఏడాది గా లెక్కించని హుండీ ఆదాయం**

**ఈవో నిర్లక్ష్యానికి నిదర్శనం**

**మంత్రి కొండ సురేఖ ద్రుష్టి సారించాలి.**

**బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్.**



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 26 : రంగశాయిపేట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి సంబంధించిన భూముల ద్వారా వచ్చిన ఆదాయ లెక్కలు చూపించకపోవడంలో ఆంతర్యం ఏమిటని బిజెపి రాష్ట్ర నాయకులు, రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల చారిత్రక శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ గత ఏడాది శ్రీ రామనవమి సందర్భంగా భక్తులు వేసిన కానుకల హుండీని ఈ సంవత్సరం ఇప్పటివరకు కూడా లెక్కించకపోవడంలో ఈవో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. దేవాలయ ఆదాయ, ఖర్చుల వివరాలను ప్రజలకు ఎందుకు తెలియజేయలేదని అన్నారు. దేవాలయానికి సంబంధించిన పెనుగంచిప్రోలు, తీగరాజుపల్లిలో గల భూముల ద్వారా వచ్చిన ఆదాయ లెక్కలు కూడా చూపించకపోవడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. ఇట్టి విషయాల పై ధర్మకర్తలు ప్రశ్నించాలని యోగానంద్ కోరారు. శ్రీ సీతారాముల కళ్యాణ కరపత్రంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ పేరును ఎందుకు పెట్టారని, అలా అయితే బొలుగొడ్డు సారయ్య, మున్నీ ఆరిఫ్, కొడిపాక సాంబయ్య మొదలైన మాజీ కార్పొరేటర్ల పేర్లు ఎందుకు పెట్టలేదని యోగానంద్ ప్రశ్నించారు. కొందరు స్వార్థంతో వ్యవహరించడం వల్లనే రంగశాయిపేటలోని చారిత్రక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి చెందడంలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా దేవాలయ అభివృద్ధిలో నిజాయితీగా పనిచేస్తూ అందరి సహకారం తీసుకోవాలని యోగానంద్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కత్తి ఎల్లాగౌడ్, కొడిపాక నిరంజన్, నరేష్, రఘు, శ్రీకాంత్, వినయ్, రాజు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**